క్లుప్తంగా

కండలేరులో 12.520 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 12.520 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. వరదకాలువ నుంచి జలాశయానికి 10,350 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందన్నారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్ కు 5, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తైక్వాండోలో నాయుడుపేట విద్యార్థిని ప్రతిభ



తైక్వాండో పోటీల్లో పసిడి పతకం సాధించిన విద్యార్థిని దీపికను అభినందిస్తున్న టీచర్లు

నాయుడుపేట: ఉత్తరఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయస్థాయి తైక్వాండో క్రీడా పోటీల్లో నాయుడుపేట విద్యార్థిని బీ దీపిక ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకం సాధించినట్లు తైక్వాండోఅసోసియేషన్ జిల్లా కార్యదర్శి జీ శ్రీనివాసులు తెలిపారు. ఈ నెల 1,2,3 తేదీల్లో డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న దీపిక 59 ఓవర్ వెయిట్ విభాగంలో పాల్గొన్నట్లు వెల్లడించారు. ఈమె నాలుగేళ్లుగా నాయుడుపేట సింహపురి స్పోర్ట్స్ క్లబ్ సీనియర్ కోచ్ ఎం పవన్‌కుమార్ వద్ద శిక్షణ పొందిందని తెలిపారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం మనోజ్‌కుమార్, పీఈటీ వనజ, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

లోతట్టు వాసులకు చేయూత

వెంకటగిరిరూరల్: వరద ముంపులో చిక్కుకుని అవస్థ పడుతున్న బాధితులకు అధికారులు, ప్రజా ప్రతినిధులు చేయూత నిచ్చారు. ముంపువాసులను ప్రత్యేక వసతి భవనాల్లోకి చేర్చి, భోజన వసతి కల్పించారు. మండలంలోని పాళెంకోట, పెట్లూరు, కలపాడు, పంజాం, వల్లివేడు ప్రాంతాల్లో వసతి సౌకర్యం ఏర్పాటు చేసి, భోజనం పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఆహార ప్యాకెట్ల పంపిణీ

నాయుడుపేటటౌన్: పట్టణంలో ముంపునకు గురైన ప్రాంతాల్లో అధికారులతో పాటు పలువురు దాతలు ప్రజలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ పేదలకు బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీ, ఆకుతోట వీది తదితర ప్రాంతాల్లో ఉన్న సుమారు 500 మందికి ఆహార పొట్లాలను అందజేశారు.

ఆగిన రవాణా

వెంకటగిరిరూరల్: వరద ఉధృతితో వెంకటగిరి ఆర్టీసీ సర్వీసులు నిలిచిపోయాయి. నియోజకవర్గంలోని బాలాయపల్లె మండలం వెంకటరెడ్డిపల్లె వద్ద వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వెంకటగిరి–గూడూరు, నెల్లూరు సర్వీసులు నిలిచిపోయాయి. నాయుడుపేట స్వర్ణముఖినది పొంగి ప్రవహిస్తుండడంతో వెంకటగిరి–నాయుడుపేట మార్గంలోని మేనకూరు వరకు ఆర్టీసీ సర్వీసులు నడుస్తున్నాయి. శ్రీకాళహస్తికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. హైదరాబాద్‌కు వెళ్లే బస్సు సర్వీసులను వయా పొదలకూరు మీదుగా నడుపుతున్నట్లు ఆర్టీసీ అసిస్టెంట్ డిపోమేనేజర్ శివాజి తెలిపారు.



సైదాపురం: ఉధృతంగా ప్రవహిస్తున్న సైదాపురం చెరువు కలుజు



సైదాపురం: ఇళ్లల్లోకి చేరిన వరదనీరు



సైదాపురం: నేలకొరిగిన విద్యుత్ స్తంభం



సైదాపురం: బాధితులతో మాట్లాడుతున్న అధికారులు



ఆహారం పంపిణీ చేస్తున్న అధికారులు

ప్రభంజలం

నాయుడుపేటటౌన్: ఎల్ఎస్ఎం గ్రౌండ్ వద్ద కూలిన చెట్టు / నాయుడుపేటటౌన్: పోలీస్‌స్టేషన్ ఆవరణలో కూలిన చెట్టు / పెళ్లకూరు: కేజే కండ్రిగ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న స్వర్ణముఖి / నాయుడుపేటటౌన్: ముంపు ప్రాంతంలో ప్రజల అవస్థలు





పెళ్లకూరు: కలవకూరు వద్ద చెక్‌డ్యామ్ నిండి పారుతున్న వరద



పెళ్లకూరు: ఉధృతంగా ప్రవహిస్తున్న స్వర్ణముఖి



పెళ్లకూరు: చిల్లకూరులో నీట మునిగిన వరి



నాయుడుపేటటౌన్: ఆహార ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న రఫీ

- స్తంభించిన జనజీవనం
- గూడూరు డివిజన్‌లో కుప్పకూలిన కమ్యూనికేషన్ వ్యవస్థ
- విద్యుత్ సౌకర్యం లేక అల్లాడుతున్న ప్రజలు
- వెంకటగిరిలో 182.6 ఎంఎం వర్షపాతం నమోదు
- స్వర్ణముఖి ఉధృతితో పెళ్లకూరు వద్ద స్తంభించిన రాకపోకలు

మిచాంగ్ తుపాన్ ప్రభావంతో గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో భారీ వర్షాలు కురిశాయి. దీంతో వాగులు, వంకలు, చెక్‌డ్యామ్‌లు, నదులు పొంగి, ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వర్షాలకు పలు మండలాల్లో నారుమళ్లు, పంటలకు నష్టం వాటిల్లింది. లోతట్టు ప్రాంతాలు జలయమం కావడంతో అక్కడి ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించారు. పలు చోట్ల రోడ్లు కొట్టుకుపోవడంతోపాటు వాగులు పొంగి పొర్లడంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు ఆగిపోయాయి. కొన్ని చోట్ల జనం జలదిగ్బంధంలో చిక్కుకున్నారు. అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

– గూడూరు రూరల్/చిల్లకూరు/కోట/వాకాడు/చిటమూరు/నాయుడుపేటటౌన్/పెళ్లకూరు/దొరవారిసత్రం/వెంకటగిరిరూరల్/కలువాయి/దక్కిలి /సైదపురం



వెంకటగిరిరూరల్: పరవళ్లుతొక్కుతున్న కైవల్యానది



దొరవారిసత్రం: బాధితులకు పండ్లు పంపిణీ చేస్తున్న అధికారులు



దొరవారిసత్రం: కేజీబీవీ విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్న అధికారులు



నాయుడుపేటటౌన్: తుమ్మూరులో ఇళ్లలోకి చేరిన వరద నీరు



కలువాయి: బాధితులతో మాట్లాడుతున్న తహసీల్దార్ స్వర్ణ



వెంకటగిరి రూరల్: బాలసముద్రం చెరువు నీటి మళ్లింపును పరిశీలిస్తున్న అధికారులు



పెళ్లకూరు: నీట మునిగిన వరి పొలాలు



దొరవారిసత్రం: తెలుగు గంగ కాలువ పొర్లు కట్టకు పడిన గండి



దొరవారిసత్రం: ఏకొల్లులో వరద నీటిలో మునిగిన గోదాము



సూళ్లూరుపేట: చెంగాళమ్మ ఆలయంలో చేరిన వరదనీరు



వెంకటగిరిరూరల్: ఉధృతంగా ప్రవహిస్తున్న బంగారుపేట చెరువు



వెంకటగిరిరూరల్: పాలెంకోట వద్ద కొట్టుకుపోయిన దారి



వెంకటగిరిరూరల్: బంగారుపేట చెరువు కలుజును పరిశీలిస్తున్న ఎస్పీ



వెంకటగిరిరూరల్: బాధితులకు మందులు ఇస్తున్న వైద్యసిబ్బంది



కలువాయి:తెలుగురాయపురం వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీరు



కలువాయి: వెంకటరెడ్డిపల్లె వద్ద వరదనీటిని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్ఐ



కలువాయి: గాలుల ధాటికి నేలకొరిగిన వృక్షం



వెంకటగిరిరూరల్: గొడ్డేరు వాగును పరిశీలిస్తున్న ఎంపీడీఓ



గూడూరు రూరల్: జల దిగ్బంధంలో పురిటిపాళెం



గూడూరు రూరల్: ఉధృతంగా ప్రవహిస్తున్న గూడూరు చెరువు కలుజు



దక్కిలి: ఉధృతంగా ప్రవహిస్తున్న కైవల్యానది



చిల్లకూరు: నెల్లబల్లి రెడ్డిపల్లి పునరావాస కేంద్రంలో పిల్లలకు బిస్కెట్ అందజేస్తున్న అధికారులు



వెంకటగిరి రూరల్: కైవల్యానదిలో వ్యర్థాల తొలగింపు



గూడూరు రూరల్: ఆర్టీసీ డిపో వద్ద వరద నీటిలో ట్రాన్స్‌ఫార్మర్



గూడూరు రూరల్: పండ్లు, బిస్కెట్లు అందజేస్తున్న మహేంద్ర రెడ్డి



గూడూరు రూరల్: శివాలయం వద్ద కారుపై కూలిన చెట్టు / గూడూరు రూరల్: వరద నీటిలో గూడూరు ఆర్టీసీ బస్సు / దక్కిలి: నేలకొరిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



గూడూరు రూరల్: శివాలయం వద్ద కూలిన ట్రాన్స్‌ఫార్మర్, చెట్టు / సూళ్లూరుపేట: పిల్లలతో సురక్షిత ప్రాంతాలకు తరలివెళుతున్న వరదబాధితులు / గూడూరు రూరల్: సొసైటీ కాలనీలో కూలిన చెట్టు